ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్ లో పలువురు ప్రముఖులకు పద్మ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

2. క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం రేపు న్యూఢిల్లీలో జరగుతుంది.

3. ఈరోజు దేశవ్యాప్తంగా మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి.

4. ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి తొందరపడవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా దేశ ప్రతినిధులకు చెప్పారు.

---------------------------------------

**PADMA AWARDS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరగే మొదటి పౌర పురస్కారాల కార్యక్రమంలో పలువురు ప్రముఖులకు పద్మ అవార్డులను ప్రదానం చేయనున్నారు. దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ అవార్డులను పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అనే మూడు విభాగాలలో అందజేస్తారు. ఈరోజు జరిగే మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి - 2 పద్మవిభూషణ్, 6 పద్మభూషణ్, 58 పద్మశ్రీలతో సహా మొత్తం 66 పద్మ అవార్డులను ప్రదానం చేస్తారు. మిగిలిన పద్మ అవార్డులను రెండవ విడత పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో అందజేస్తారు.

**NSD**

------------------------

**QUAD - FOREIGN MINISTER**

రేపు న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరగుతుంది. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వోంగ్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మోటెగి, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు పాల్గొంటారు. ప్రాధాన్యత రంగాలలో క్వాడ్ సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించడంపై, అలాగే పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అంతర్జాతీయ అంశాలపై ఈ నాయకులు తమ అభిప్రాయాలను పంచుకుంటారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**SHAH - TRIBALS UCC**

ఉమ్మడి పౌర స్మృతి పరిధి నుండి అన్ని గిరిజన సామాజిక వర్గాలను మినహాయించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలను రూపొందించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'జనజాతీయ సాంస్కృతిక సమాగమం' సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి.... గిరిజనుల హక్కులకు పూర్తి రక్షణ కల్పించామని, ఉమ్మడి పౌర స్మృతి వల్ల గిరిజనుల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 28 వేల కోట్ల రూపాయలుగా ఉన్న గిరిజన సంక్షేమ బడ్జెట్‌ను, నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పెంచినట్లు అమిత్ షా తెలిపారు.

**BYTE-AMIT SHAH**

**NSD**

------------------------

**NEW TRUMP - PM MODI**

నిన్న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెరికా 250 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ లో అమెరికా రాయబారి సెర్గియో గోర్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తన స్నేహితుడని, మోదీకి తాను "పెద్ద అభిమానిని" అని కూడా చెప్పారు. అలాగే ఇరు దేశాల మధ్య సంబంధాలు ఇంతకు ముందెన్నడూ లేనంత పటిష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను అక్కడి ప్రేక్షకులు వినేలా అమెరికా రాయబారి తన ఫోన్‌ను మైక్రోఫోన్ వద్ద పెట్టారు. ఈ కార్యక్రమానికి భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హాజరయ్యారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాలుగు రోజుల భారత పర్యటనలో ఉన్న తరుణంలో అమెరికా అధ్యక్షుడి నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. శనివారం ప్రధానమంత్రి మోదీని కలిసిన రూబియో, నిన్న విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లతో సమావేశమయ్యారు.

**NSD**

**----------------------**

**NTA**

ఈ నెల 28వ తేదీన జరగాల్సిన కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ 2026 పరీక్షలను - నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ **NTA** వాయిదా వేసింది. బక్రీద్ పండుగ సెలవు తేదీలో మార్పు వచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు NTA తెలిపింది. సవరించిన పరీక్షా తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని **NTA** పేర్కొంది. తాజా సమాచారం కోసం అభ్యర్థులు క్రమంతప్పకుండా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని NTA సూచించింది.

**NSD**

**----------------------**

**FUEL PRICE HIKE**

ఈరోజు దేశవ్యాప్తంగా మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 2 రూపాయల 61 పైసలు, అలాగే డీజిల్ ధర లీటరుకు 2 రూపాయల 71 పైసలు పెరిగింది. గత రెండు వారాల్లో ఈ ధరలు పెరగడం ఇది నాలుగోసారి. ఈ సవరణతో ఢిల్లీలో ఇప్పుడు లీటర్ పెట్రోల్ ధర 102 రూపాయల 12 పైసలకు, డీజిల్ ధర లీటరుకు 95 రూపాయల 20 పైసలకు చేరుకుంది.

**NSD**

----------------------

**REV. US-IRAN DEAL**

ఇరాన్‌తో 3 నెలలుగా కొనసాగుతున్న యుద్ధంలో ఇప్పుడప్పుడే ఎటువంటి పురోగతి లభించే అవకాశం లేదనే సంకేతాలిస్తూ... ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి తొందరపడవద్దని తాను తన ప్రతినిధులకు చెప్పినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.తన పరిపాలనలో ఇరాన్‌తో కుదిరే ఎలాంటి భవిష్యత్తు ఒప్పందంలోనైనా ఎటువంటి ఆర్థిక మినహాయింపులు ఉండవని, ఇది మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో జరిగిన ఒప్పందానికి పూర్తిగా భిన్నంగా ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఒబామా కాలం నాటి ఇరాన్ అణు ఒప్పందాన్ని విమర్శించిన ఆయన, తాను ప్రతిపాదించిన ఒప్పందం ఇరాన్ అణ్వాయుధాలను పొందకుండా అడ్డుకుంటుందని, అలాగే బరాక్ ఒబామా రూపొందించిన ఒప్పందంతో దీనికి ఎటువంటి పోలిక ఉండదని చెప్పారు. ప్రస్తుతం చర్చల్లో ఉన్న ఒప్పందంలో 60 రోజుల కాల్పుల విరమణ పొడిగింపు, హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, ఇరాన్ అణు కార్యక్రమంపై మరిన్ని చర్చలు జరపడం వంటి అంశాలు ఉన్నాయి. అయితే ఈ ప్రతిపాదిత ఒప్పందంపై రిపబ్లికన్లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి, కొందరు ఇది ఇరాన్ పట్ల చాలా ఉదారంగా ఉందని బహిరంగంగానే వాదిస్తున్నారు. ఈ ఒప్పందం ఒక ఘోరమైన తప్పిదం అవుతుందని సెనేటర్ టెడ్ క్రూజ్ అనగా, 60 రోజుల కాల్పుల విరమణ అంటే 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ద్వారా సాధించినదంతా వృథా అయినట్లేనని

సెనేట్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ రోజర్ వికర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై విస్తృతమైన దాడులు జరపడంతో పశ్చిమాసియా అంతటా ఘర్షణలు చెలరేగాయి. దీనికి ప్రతిచర్యగా ఇరాన్... ఇజ్రాయెల్, గల్ఫ్‌లోని అమెరికా మిత్రదేశాలపై దాడులకు దిగింది.

**NSD**

----------------------

**SHAH-RASH BIHARI BOSE**

విప్లవకారుడు రాష్ బిహారీ బోస్ జయంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనకు నివాళులర్పించారు. రాష్ బిహారీ బోస్ తన అసాధారణమైన సంస్థాగత నైపుణ్యాల ద్వారా స్వాతంత్ర్య పోరాటంలో సరికొత్త శక్తిని నింపారని కొనియాడారు. రాష్ బిహారీ 'ఆజాద్ హింద్ ఫౌజ్', 'ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్'లను స్థాపించారని, అలాగే గదర్ ఉద్యమం ద్వారా విదేశీ గడ్డపై కూడా భారతీయులను సంఘటితం చేశారని అమిత్ షా గుర్తుచేసుకున్నారు.

**NSD**

----------------------

**IMD-WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో వడగాల్పుల తీవ్రత దృష్ట్యా భారత వాతావరణ శాఖ ఈరోజు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో కూడా ఈరోజు తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ప్రాంతంలో ఈరోజు వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం కొనసాగుతుందని IMD తెలిపింది. తూర్పు ఉత్తరప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి, రాత్రిళ్లు కూడా వేడిగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

ఈశాన్య భారత్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరిలలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జమ్మూ కాశ్మీర్, అండమాన్ నికోబార్ దీవులు, అస్సాం, మేఘాలయ, బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, లక్షద్వీప్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు పిడుగులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని పేర్కొంది.

**NSD**

----------------------

**KARNATAKA-DROWNING**

కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లాలోని తట్టె హక్కలు నదిలో నిన్న జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది మరణించారు. నదిలో నత్తగుల్లలు సేకరిస్తున్న సమయంలో, నీటి ప్రవాహం ఉధృతంగా రావడంతో వారంతా కొట్టుకుపోయారు.

ఈ ఘోర ప్రమాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ నది ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చొప్పున, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున, ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

**NSD**

----------------------

President Droupadi Murmu will present the Padma Awards at the first Civil Investiture Ceremony at Rashtrapati Bhavan this evening. Padma Awards - one of the highest civilian awards of the country, are conferred in three

categories - Padma Vibhushan, Padma Bhushan and Padma Shri. In the first civil investiture ceremony of 2026 today, the President will confer 66 Padma Awards including 2 Padma Vibhushan, 6 Padma Bhushan and 58 Padma Shri. The remaining Padma Awards will be given in the second round of the civil investiture ceremony to be held later.

**<><><>**

Union Home Minister Amit Shah has said that the government has made special provisions to exclude all tribal communities from the ambit of the Uniform Civil Code (UCC), ensuring that their rights are fully protected. Addressing the Janjati Sanskritik Samagam in New Delhi, Mr Shah said the UCC will not infringe upon any tribal rights.

**[S/B - AMIT SHAH SI - 30 SECS]**

The Home Minister also said that the tribal welfare budget, which stood at 28 thousand crore rupees during the Congress-led government, has been increased to one lakh 50 thousand crore rupees under the Narendra Modi government.

**<><><>**

The National Testing Agency (NTA) has postponed the Common University Entrance Test Undergraduate 2026 examinations scheduled for 28th of this month. NTA said that this decision was taken in view of the change in the date of the Id-ul-Zuha or Bakrid holiday as per the Government notification. The agency informed that revised exam dates for affected candidates will be announced soon. NTA also advised candidates to regularly visit its official website for the latest updates. For any queries or clarifications, candidates may email at cuet-uginta.ac.in.

**<><><>**

**SHUKLA 25.05.2026**

**REV. US-IRAN DEAL**

US President Donald Trump has said that he has told his representatives not to rush into any deal with Iran, as his administration played down hopes of an imminent breakthrough in the 3-month old war.

**Mr. Trump further said that any future deal with Iran under his administration would involve no financial concessions and would be fundamentally different from the agreement reached**

**during former US President Barack Obama's tenure. He also criticised the Obama-era Iran nuclear deal and claimed his proposed agreement would prevent Tehran from obtaining nuclear weapons and the deal will differ from the one crafted by former US President Barack Obama.**

According to US media, the deal under discussion involves a 60-day ceasefire extension, reopening the Strait of Hormuz and further negotiations over Iran's nuclear programme. The mooted deal has split Republicans, with some publicly arguing it is too lenient on Iran. Senator Ted Cruz said it would be a disastrous mistake, while Roger Wicker, who chairs the Senate Armed Services Committee, said a 60-day ceasefire would mean everything accomplished by Operation Epic Fury would be for naught.

The US and Israel launched wide-ranging strikes on Iran on 28 February, sparking conflict across West Asia. Iran responded by launching attacks on Israel and US-allied states in the Gulf.

**VISHAL/ANI/NET/0733**

**SHUKLA 25-05-2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for heat wave conditions today in parts of Delhi, Haryana, Chandigarh, and Punjab. Parts of Rajasthan, Madhya Pradesh, Uttar Pradesh, Bihar, Chhattisgarh, Coastal Andhra Pradesh, Jharkhand, Odisha, and Telangana are also likely to witness severe heat wave conditions during the day. IMD said hot and humid weather will persist today over Gangetic West Bengal. Tonight, East Uttar Pradesh and Vidarbha are likely to experience a warm night.

The Weather Agency also forecast heavy rainfall today in parts of North-east India, Sub Himalayan West Bengal, Sikkim, Kerala, Mahe, Tamil Nadu and Puducherry. Lightning and thunderstorms are also expected today in places over Jammu and Kashmir, Andaman and Nicobar Islands, Assam, Meghalaya, Bihar, East Uttar Pradesh, Himachal Pradesh, and Lakshadweep.

**PRIYA/0656**

**SHUKLA MP-I 25.05.2026**

**NEW TRUMP - PM MODI**

US President Donald Trump dialed US Ambassador to India Sergio Gor during an event celebrating America’s 250 years of Independence at Bharat Mandapam in New Delhi yesterday. **US President described Prime Minister Narendra Modi as a friend and stated that ties between the two nations had never been so close.** Mr Trump said, he loves India, and even called himself a “big fan” of PM Modi. Mr Trump said, India can count on him 100 per cent. The US ambassador held his phone to a microphone for the audience to hear Trump's remarks. The event was graced by External Affairs Minister S Jaishankar, US Secretary of State Marco Rubio and US Ambassador Sergio Gor.

US President’s remarks came amid Secretary of State Marco Rubio’s four-day visit to India. Mr Rubio met Prime Minister Modi on Saturday, followed by his meetings with External Affairs Minister S Jaishankar and National Security Advisor Ajit Doval yesterday.

**PTI/NET/0653**

**BHUPENDRA DP-I**
**25.05.2026**

**QUAD - FOREIGN MINISTER**

The Quad Foreign Ministers’ meeting will be held in New Delhi tomorrow. Foreign Minister of Australia Penny Wong, Foreign Minister of Japan Toshimitsu Motegi and Secretary of State of the United States Marco Rubio will participate in the meeting.

The External Affairs Ministry said, the leaders will exchange views on advancing QUAD cooperation across priority areas, review progress on ongoing initiatives, and other international issues of mutual concern.

**<><>DIPENDRA/1037**

**SHUKLA DP-I**
**25-05-2026**

**SHAH-RASH BIHARI BOSE**

On the birth anniversary of the great revolutionary Rash Behari Bose, Union Home Minister Amit Shah conveyed his salutations to him. In a social media post, Mr Shah said that Rash Behari Bose, through his extraordinary organizational skills, infused new energy into the freedom struggle. The Home Minister noted that the revolutionary founded the 'Azad Hind Fauj' and the 'Indian Independence League', and through the Ghadar Movement, organized Indians on foreign soil as well, ceaselessly keeping the flame of freedom alight. He further underlined that Rash Behari Bose transformed independence into the unwavering resolve of every person in the country. Mr Shah underlined that the nation will forever remember with reverence the indomitable courage and boundless devotion of the revolutionary to the motherland.

**PRIYA/0922 HRS**

**SHUKLA** **MP-I**
**25.05.2026**
**FUEL PRICE HIKE**

Petrol price has been hiked by 2 rupees 61 paise per litre, while that of diesel by 2 rupees 71 paise per litre today, marking the fourth hike in two weeks. With this revision, petrol will now cost 102 rupees 12 paise per litre in Delhi, while diesel will now cost 95 rupees 20 paise per litre in the National Capital.

**PRIYA/0730**